వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

అన్నదానం ప్రారంభిస్తున్న ఎస్సై నరేష్

గరిడేపల్లి, జూన్ 16: మండలంలోని కల్మల్‌చెర్వులో ఉన్న శ్రీదేవి భూదేవీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ 25వ వార్షిక కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై చలికంటి నరేష్ ప్రారంభించారు. పూజల్లో ఆలయ చైర్మన్ ఎడవల్లి చంద్రశేఖర్‌రెడ్డి, త్రిపురం అంజన్‌రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజిగౌడ్, పెండెం ముత్యాలుగౌడ్, నర్సింగ్ అంజయ్య, శ్రీనివాస్‌గౌడ్, చిత్తలూరి సోమయ్య, నర్సింగ్ నాగసైదులు, అనంత వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, జూన్ 16: స్థానిక స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. వేకువ జామున శివారాధన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు కొంకపాక శివవిష్ణువర్దన్‌శర్మ, ధనుంజయ శర్మ స్వామివారిని విశేషంగా అలంకరించారు. అనంతరం దాతల ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

విద్యార్థికి రూ.50వేల ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న మున్నూరుకాపు ట్రస్టు సభ్యులు

సూర్యాపేటటౌన్, జూన్ 16: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన జువ్వాజి మహాలక్ష్మికి సోమవారం మున్నూరు కాపు ట్రస్టు సభ్యులు రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. విద్యార్థి తండ్రి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. తల్లి దినసరి కూలి కావడంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిందన్నారు. ఇంట్లో ఇబ్బందులు ఉన్నప్పటికీ మంచి మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గాలి శ్రీనివాస్, భాగ్యశ్రీ వెంకన్న, పెద్దిరెడ్డి గణేష్, రామసాని శ్రీనివాస్., డేగల క్రిష్ణ, గాలి వెంకన్న, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

తహసీల్దార్ మంగ రాథోడ్

మఠంపల్లి, జూన్ 16: భూ భారతితో భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ మంగ రాథోడ్ అన్నారు. మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వంటిపులి శ్రీనివాస్, కుక్కల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్, జూన్ 16: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మంగళవారం జరిగే మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ నిర్వహించే ప్రాంతంలో ఖనిజ సంపద ఉన్నందున ఆ ప్రాంతాన్ని కార్పొరేటర్లకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాములు, వెంకటేశ్వర్లు, రమేశ్, కృష్ణ, వెంకయ్య పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

తుంగతుర్తి, జూన్ 16: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాసు, కందాల శంకర్‌రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులు ఎన్నో సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న చట్టాలను తొలగించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వ్యతిరేక చట్టాలను చేసి విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచిందని అన్నారు.

కేటీఆర్‌పై కేసు కక్ష సాధింపు చర్య

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, జూన్ 16: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా ఈ కేసులో అక్రమంగా నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటిద్దు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాలు, అవినీతి, ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అక్రమ కేసులు పెట్టారని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, డా. కేఎల్ఎన్ రెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్‌గౌడ్, శ్రీహరి, గోపాల్ తదితరులున్నారు.

పెట్టుబడి సాయంతో అన్ని రకాల పంటలు

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

గాయంవారిగూడెం రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

చివ్వెంల, జూన్ 16: ప్రభత్వ పెట్టుబడి సాయంతో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం చివ్వెంల మండలంలోని గాయంవారిగూడెం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. సీఎం సూచనల మేరకు ప్రభుత్వం అందించే రైతు పెట్టుబడి సాయంతో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేసి ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు. ఆదర్శ రైతులతో వారి అనుభవాలు పంచుకునే విధంగా రైతు వేదికల్లో కార్యక్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, తహసీల్దార్ తిరుపతి ప్రకాశ్ రావు, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, ఏవో వెంకటేశ్వర్లు, ఏఈఓలు శైలజ, ప్రియాంక, వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ ముఖ్యం

ప్రజావాణిలో ఫిర్యాదును పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్, జూన్ 16: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటామని ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం వారి అర్జీలను పరిశీలించి ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం చేసేలా చర్యలు వేగవంతం కావాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన తప్పనిసరి

జూనియర్ సివిల్ జడ్జి భవ్య

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి భవ్య

కోదాడ రూరల్, జూన్16: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ సీహెచ్ సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులు తమ హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. క్రమశిక్షణతో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. చదువుతోనే ఉత్తమ భవిష్యత్ సాధ్యమన్నారు. సమావేశంలో కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య, పీపీ సిలివేరు వెంకటేశ్వర్లు, న్యాయవాది నరసింహరావు, హెచ్ఎం మార్కండేయ, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రక్త పరీక్షలు

కార్మికులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేరేడుచర్ల, జూన్ 16: మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం మున్సిపాలిటీలోని 4వ వార్డులో తడి, పొడి చెత్త, ఎరువుల తయారీ విధానంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మురుగు కాల్వలు పూడికలు తీయడంతో పాటు వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. వైద్యాధికారి పున్నం నాగిని ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, మెప్మాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్థానికులకు 'టోల్' తీసుకోవద్దు

చిల్లేపల్లి వద్ద రాస్తారోకో చేస్తున్న ప్రజా సంఘాలు

నేరేడుచర్ల, జూన్ 16: ఆలగడప టోల్‌గేట్ నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోని అన్ని వాహనాలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని చిల్లేపల్లి వద్ద మిర్యాలగూడ-కోదాడ రహదారిపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నేరేడుచర్ల మున్సిపాలిటీ, మండల ప్రజలు వైద్యం, ఇతర పనుల కోసం నిత్యం మిర్యాలగూడకు వెళ్లాల్సి వస్తుందని, ఆలగడప టోల్‌గేట్ ఐదు కిలోమీటర్ల దూరం కూడా లేనందున టోల్ యాజమాన్యం సానుకూల ధోరణితో ఆలోచించి స్థానికుల నుంచి టోల్ వసూలు చేయవద్దని డిమాండ్ చేశారు. దీంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ సిబ్బందితో చేరుకొని బలవంతంగా నాయకులను చెదరగొట్టారు. రాస్తారోకోలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాళ ధనుంజయనాయుడు, టీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, నాయకులు చిలకరాజు శ్రీను, లక్ష్మి, జిలకర రామస్వామి, కొమరాజు వెంకట్, అరుణ్‌కుమార్, వడ్లమూడి ఉపేందర్, యడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, భరత్, వివేక్, చందమళ్ల నవీన్‌కుమార్, హుస్సేన్, అక్బర్ తదితరులు ఉన్నారు.

బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరం

సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి

మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

మోతె, జూన్ 16: ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని విభాలాపురంలో మండలస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులను అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శలు చేశారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలిజంను నిర్మూలిస్తామని పదే పదే ప్రకటనలు చేస్తూ నరమేధం సృష్టిస్తుందన్నారు. మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా కాల్పులకు తెగబడుతుందన్నారు. ఈ శిక్షణ తరగతులలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, సీపీఎం మండల కమిటీ సభ్యుడు మల్లయ్య, సత్యనారాయణ, శ్రీను, పోతయ్య, లింగయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్యకల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జూన్ 16: మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నృసింహుడికి నిత్యకల్యాణాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

కట్టవారిగూడెంలో..

గరిడేపల్లి, జూన్ 16: మండలంలోని కట్టవారిగూడెంలో ఉన్న సీతారామచంద్రస్వామి దేవాలయ దశమ వార్షికోత్సవాన్ని సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు గణపతి పూజ, పుణ్యహవాచనం, అభిషేకం, పుష్పాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేవాలయ ప్రధాన అర్చకులు భద్రయ్యశర్మ, రామయ్యశర్మ, దేవ మంగళశర్మ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించాలి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేటటౌన్, జూన్ 16: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికవర్గ హక్కులకు గొడ్డలి పెట్టు అని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు గొడ్డలి నర్సయ్య అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో నిజామాబాద్‌లో నిర్వహించే టీయూసీఐ రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్‌ను సోమవారం స్థానిక విక్రమ్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 40కోట్ల మంది కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. టీయూసీఐ రాష్ట్ర ప్రథమ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, కోశాధికారి ఐతరాజు వెంకన్న, జిల్లా నాయకులు సాహెల్ హుస్సేన్, జక్కుల శేషగిరి, శ్రీను, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేటటౌన్, జూన్ 16: రానున్న వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఇంటింటికీ వెళ్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. 100రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం స్థానిక 14వ వార్డులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం నిరుపేద మహిళల కోసం స్ట్రీట్ వెండర్ సంఘాలు చేసేందుకు ప్రతిపాదనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీఎంసీ శ్వేత, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, పంతంగి దశరథ, మార్కెట్ డైరెక్టర్ దరావత్ వీరన్న నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరు శివ ప్రసాద్ పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణం ఆపివేయాలని వినతి

హుజూర్‌నగర్, జూన్16: పట్టణంలోని 15వ వార్డులో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని స్థానికులు కోరారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌డేలో అడిషనల్ కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోలపూడి దయాకర్, దగ్గుపాటి బాబురావు, కళ్యాణ్, నరేష్ పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి: పీడీఎస్‌యూ

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అఖిల్‌కుమార్

సూర్యాపేటటౌన్, జూన్ 16: జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్‌కుమార్ మాట్లాడుతూ.. అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, నితిన్ పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీలో స్పందన విద్యార్థుల ప్రతిభ

కొండ పార్థు

నేరేడుచర్ల, జూన్ 16: మండలంలోని స్పందన జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యడవల్లి వెంకటరెడ్డి, కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్ రెడ్డిలు సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో కొండ పార్థు 465, పుట్టపాక నవ్య 429, ఇంజమూరి తన్విప్రియ 421, రమావత్ కార్తిక్ 408 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు అభినందించారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ఎంఈవో సలీంషరీఫ్

విద్యార్థులు, తల్లిదండ్రులతో ఎంఈవో సలీంషరీఫ్

కోదాడ రూరల్, జూన్16: అంగన్‌వాడీ, ప్రభుత్వ బడులలో విద్యార్థులు చేరేందుకు టీచర్లు కృషి చేయాలని ఎంఈఓ ఎండీ సలీంషరీఫ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అడ్లూరు అంగన్‌వాడీలో విద్యను పూర్తి చేసుకుని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులతో పాటు అంగన్‌వాడీ టీచర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్ ఉమ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన డీఈఓ

విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డీఈఓ అశోక్

ఆత్మకూర్.ఎస్, జూన్ 16: మండల పరిధిలోని ఆత్మకూర్.ఎస్ జడ్పీహెచ్, ప్రైమరీ స్కూల్, కేజీబీవీలను డీఈఓ కె.అశోక్ సోమవారం సందర్శించారు. బడిబాటలో భాగంగా ఆత్మకూర్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం, నోటు పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి ఎన్‌రోల్‌మెంట్ పరిశీలించారు. కొత్త అడ్మిషన్స్‌పై హర్షం వ్యక్తం చేశారు. అయితే కేజీబీవీలో హాస్టల్ విద్యార్థులు ఇంకా రాకపోవడంతో ఎస్ఓను ప్రశ్నించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్, పీఎస్ హెడ్ మాస్టర్ వనజ, కేజీబీవీ ఎస్ఓ సరస్వతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

19న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి పోటీలు

సలీంషరీఫ్, ఎంఈఓ

కోదాడ రూరల్, జూన్16: రాష్ట్రంలోని హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 2025 -26 ఏడాదికి గానూ నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 19న కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ ఎండీ సలీంషరీఫ్ సోమవారం తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు జులై 1 నుంచి 5 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లలోని పాఠశాలల్లో బాలురు, బాలికలకు చెరో 20 సీట్లు ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6 X 10 మీటర్ల షటిల్ రన్, మెడికల్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఎత్తు, బరువు ఫిజికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే విద్యార్థులు 01-09-2016 నుంచి 30-8-2017 మధ్య జన్మించడంతో పాటు 8 నుంచి 9 ఏండ్ల వయస్సు ఉండాలన్నారు. విద్యార్థులు ఆన్ లైన్‌లో tgss.telangan.gov.in లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పేదల పక్షపాతి 'పాలకి అర్జున్'

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

పాలకి అర్జున్ విగ్రహ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ రూరల్, జూన్16: పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పాటు పడిన వ్యక్తి మాజీ ఎంపీటీసీ పాలకి అర్జున్ అని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దొరకుంటలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీటీసీ పాలకి అర్జున్ మృతి చెందారు. ఈ మేరకు పాలకి అర్జున్ విగ్రహ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, గద్దల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూభారతిని సద్వినియోగం చేసుకోవాలి.....

భూ భారతిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం చిమిర్యాల రైతు వేదికలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆమెతో పాటు ఆర్డీవో సూర్యానారాయణ, కొత్త గురవయ్య, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

రైతు వేదికలలో సీఎం వీడియో కాన్ఫరెన్స్

ఆత్మకూర్.ఎస్: కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న రైతులు

పెన్‌పహాడ్: వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న అధికారులు, రైతులు

పెన్‌పహాడ్, జూన్ 16: మండలంలోని పెన్‌పహాడ్, చీదెళ్ల, అనాజిపురం గ్రామాల రైతు వేదికల్లో మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ దరావత్ లాలునాయక్‌లు సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌ను వివిధ శాఖల అధికారులు రైతులు వీక్షించారు. రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ప్రారంభించగా.. ఈ ఏడాది ఖరీఫ్ పంటలపై సీఎం ఇచ్చిన రైతు భరోసాను వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్‌నాయక్, ఏఈఓలు లక్ష్మీచైతన్య, శ్రావణి, రాకేష్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు షేక